గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 — హైదరాబాదు—దక్కన్. — REGISTERED No. M. 2185

సంపుటము ౨ { ప్రభవ సంవత్సర మాఘ శు॥ 3 బుధవారము (౨౫ జనవరి ౧౯౨౮) } సంచిక ౫౩

౨౦ వ శతాబ్దపు హరూను రషీద్

ఈ శీర్షికతో ఒక పెద్ద వ్యాసము [illegible] ఆమీన్ [illegible] గారి [illegible] వ్రాయుచున్నారు.

పిల్లలు

[illegible]

ప్రవీణతో ఆరాధకుడు

[illegible]

సర్వజ్ఞుడు

[illegible]

[illegible]

[illegible] సహాయము చేయుచు [illegible]

[illegible]

పరిపాలన

[illegible]

ప్రజా ప్రబోధము

ప్రజల [illegible]

—

ప్రోరోత్రి

౧౪౦ యేండ్లవృద్ధుడు

తూర్పుదేశములో బహువుగల మాటలను తీవ్రముగను మాయుటకును క్రీడలు మున్నగు నుపకరణములు ఇప్పటివలె చాల బోట్లలేవు అచట ... పొమాకులను ... తీసుకొని పోవుచుందురు. ... ప్రాంతము నోటలు నగరమందు కర్మలకు కొండబావానాకే ముఖ్యముగా నిట్టి మూటలకు ... వారు తూర్పు టర్కీ కొండలనుండి ... ప్రాంతము నోటలు ... చాలకాలము దాని ఆరోగ్యముల కలిగియుండును గాని నాటిలో చాలమందికి ... జీవించెను ... ప్రాంతము నోటలు ... సుప్రసిద్ధుడగు ... జామీ లేక ... యేండ్ల క్రిందట కట్టబడెను దానికి ... మున్నదియు ... బాల్యము ... ఆ ... జాతీయుడు ... అయి ... నయములలో ... ని ... యున్నది ... కష్టము నూటయేబది ... జరుగుచున్నది ... ఆతనికి ... ఆతడెన్నడును ... నుంచి ... లే


మధ్యముగా నడుచుట మున్నగు నన్ని పనులను స్వయముగా నే చేసుకొనును. ఆతడు పదుమనాఱ్గుర కంటెను అధికముగు ... దనమును కలిగియుండును దీనిని చదువు వారల కిది నాల వింతగా తోచవచ్చును గాని యిందులకొక ముఖ్య కారణమైనను లేదు. ఆతడు కష్టమ్ము ఆపీసు నుండి పట్టణములోనికి పట్టణము నుండి కష్టమ్ము ఆపీసుకు తన బాల్యము మొదలు నేటివరకు నిరంతరము బరువు మూటలను మోయుచునే యుండును

ఇట్టి నీతడొక ప్రభుత్వోద్యోగము కొఱకు దరఖాస్తు పెట్టెను ... నగరమున మ్యునిసిపల్ కచేరిలో ... ఉద్యోగముకై ప్రార్థనచేయుచున్నాడు

ఆగా యిబ్రహీం తన దీర్ఘకాలము ... ముఖ్యకారణము ... ఆహార విషయమున నియమము ... చెప్పెను ... సాధారణముగా ... పశువుల మందలను కాయుచు, ప్రకృతి ... సూర్యకాంతి ... సంచరించుచుండెను పాలు పండ్లు ... ఆహారములు

పచ్చి ఉల్లిపాయలు, రొట్టెలు ఆవు నాటుకూర, ... మజ్జిగ, (సమయమిల్కు) యుగర్ట్ మున్నగు ఆరోగ్యకరములగు పదార్థములనే ఆతడు సదా భుజించుచుండును అతనికి ప్రతిదినము ... కాలము గూడ సరిగా కాలప్రవృత్తి యగు చుండును మాంసము, సారా, కాఫీ, టీ, పొగాకు మున్నగు చెడు పదార్థముల నాతడు పూర్తిగా వర్జించెను. సూర్యుడు అస్తమించగానే ఆతడు ... సూర్యోదయము కాగానే ఆతడు లేచును

టర్కీలో ఆగ్నే ... పరిపాలనము ... తు మారిపోయినది ... ఆ ... స్త్రీలు ... న ... గా నుండెను ... ఆతడు ... ఆతడు బిడ్డలు ... ఆతడు ... వివాహము చేసుకొనెను ... బిడ్డలను గూడ ... మనుమలును మునిమనుమలును ... న్నారు



రాయలు కమీషను బహిష్కారము

మధ్య రాష్ట్రముల శాసనసభలో ఆమోదింపబడుట

నాగపూరు, జన ౨౦:—మధ్య రాష్ట్రముల శాసనసభ నేడు మధ్యాహ్నము తిరిగి సమావేశమై సైమను కమీషను తీర్మానము చర్చకు రానుండుటచే ప్రేక్షక స్థానములు పూర్తిగ నిండిపోయి సంఖ్య మితిమీరెను.

ప్రిన్సిపాలు బియానిగారు స్వరాజ్యపక్ష లీడరు ప్రతినిధి సైమను కమీషను గూర్చిన యీ క్రిందిగల తీర్మానమును ప్రతిపాదించిరి:—"సైమను కమీషను నియామకము భారత జాతీ యొక్క స్వయం నిర్ణయ మాత్రమునకు విరుద్ధమైనదిగను భారత ప్రజా గౌరవమునకు అవమానకరముగ నుండుటచే యీ సభవారికా కమీషనందు ఎట్టి విశ్వాసము లేదు. ఆకమీషనుతో నెట్టి జోక్యము కలిగించు కొనరాదనియు ఇండియా ప్రభుత్వమువారికి తెలుప వలసినదిగా యీ సభవారు గవర్నరు గారిని కోరుచున్నారు".

తీర్మానమును ప్రతిపాదించుచు బియానిగారు దీర్ఘముగ నుపన్యసించిరి. సైమను కమీషను బహిష్కరించుట భారతజాతికి గౌరవ ప్రదమగు విధి. కమీషను నియామకము అన్ని పక్షములవారి కసంతృప్తి కలిగించెను.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శియగు గోవను గారు, తీర్మానము నెదుర్చుచు దీర్ఘముగ నుపన్యసించిరి. స్టేటు సెక్రటరీ, వైస్రాయి, వింటరుటను గార్ల ఉపన్యాసములలోని భాగములను సూచించుచు యీ సంఘ నియామకము భారతీయుల కెట్టి అవమానము లేదని జెప్పిరి. కమీషనువారు యిష్టమువచ్చిన పద్ధతి ననుసరించుట కధికారమివ్వబడెను గాని యెట్టి నిర్బంధములు లేవని పార్లమెంటులోని ఉపన్యాసముల రుజావు జేసి జెప్పిరి. సభవారెట్టి అభిప్రాయము దెలుపక వేచియుండవలెనని కోరిరి.

శ్రీ కె. కేదరుగారు (రెస్పాన్సివిష్టు) తీర్మానమును బలపరచుచు భారతీయులకు సైమనునందు విశ్వాసములేదు. కమీషను సభ్యులు పిలువని పేరంటముగ వచ్చి మనపై స్వారిచేయుచున్నారు. జాతియంత నగౌరవపరచు యీ పర్యాయము శాసనసభవారు పాల్గొనరాదని జెప్పిరి.

మహ్మదు హిఫాజితు అలీగారు మహమ్మదీయ సభ్యుల తరఫున ప్రకటనగావించిరి. ఈ రాష్ట్రములో మహమ్మదీయ ప్రజాభిప్రాయము యీ విషయమున యింకను వెలువడనందున శాసన సభలో మహమ్మదీయ సభ్యులీ చర్చయందు పాల్గొనరు. తటస్థముగ నుందురని తెలిపిరి. సభలో మహమ్మదీయుల సంఖ్య యేడు.

నిమ్నజాతులతరపున ప్రభుత్వముచే నియమింపబడిన సభ్యుడు గావాయిగారు తీర్మానము నెదుర్చిరి.

స్వరాజ్యపక్ష నాయకుడు తీర్మానము బలపరచుచు ఇండియాలో నన్ని పక్షములవారు సైమను కమీషను బహిష్కారమును కోరుచున్నారు. బ్రిటిషు పార్లమెంటువారు మమ్మింకను పసిబిడ్డలవలె జూచుట కంగీకరింపజాలమని తెలిపిరి.

జాతీయ పక్ష నాయకుడగు బి. జి. కపర్డీగారు "రాయలుకమీషను ప్రస్తుతము ప్రకటించిన రీతినే యుండి, ఆ పద్ధతుల ప్రకారమే ప్రవర్తించునంత కాలము మా పక్షమువారు యీ సంఘముతో నెట్టి జోక్యము కలుగజేసికొనరు. ఇంగ్లీషు పక్షములోని వారగుటచే వారుకూడ యింతకు బద్ధులై యుందురు." అని ప్రకటించిరి.

మరికొందరు సభ్యులు మాట్లాడినపిదప చర్చ ముగింపవలెనను ప్రతిపాదన వచ్చెను.

తీర్మానము ఓటునకు పెట్టి నంగీకరింపబడినట్లు అధ్యక్షుడు ప్రకటించెను. ప్రభుత్వమువారు ఓట్లు లెక్కింప గోరలేదు. సభ నాటికి ముగిసెను.

వివిధ రాష్ట్రములందు హర్తాళ్ యత్నములు

బొంబాయి

సైమను కమీషను బహిష్కారముగూర్చి కాశీలో జరిగిన సర్వపక్ష సమావేశ తీర్మానము నమలుజరుపుటకు వివిధరాష్ట్రములలోను కాంగ్రెసు సంఘములు తదితర రాజకీయ సంస్థలు శ్రద్ధగ పనిజేయుచున్నవి. వివిధ నగరములలో బహిరంగసభలు జేసి ఫిబ్రవరి మూడవ తేదీన హర్తాళు జరుపుటకు యేర్పాటులు జేయుచున్నారు.

సైమను కమీషనువారికి బొంబాయి పౌరులు వారు భరింపలేనంతటి ప్రచండమగు స్వాగత మొసంగవలెను. వారు వచ్చెడిదినమున నగరములో సభలు జరిపి "మిమ్మెవరుకోరుటలేదు. మీ సహాయ మెవరికి అవసరములేదు" అని సంఘసభ్యులకు కోరునట్లు జేయవలెను, అని మౌలానా షౌకతలీగారు. "భారతీయు లందరు కలసి దహనము చేయదగిన గ్రంథ మొకటి గలదు అది ౧౯౧౯ సం॥ సంస్కరణముల గ్రంథము" ఇండియాపై బ్రిటిషువారి అధికారమును యెక్కువ జేసికొనుటకు యీ సంఘమును పంపిరని [illegible] గారనిరి.

బొంబాయి కాంగ్రెసు సంఘమువారు యిట్టి సభలను పురములో నన్ని ప్రాంతములందు జరుపనున్నారు. ముందుగా విద్యార్థులను హెచ్చరించుచు నొక ప్రకటన గావించిరి. భారత దేశమునకు బొంబాయి సింహద్వారమగుటచే బహిష్కార విషయమున బొంబాయి పౌరులపై నెక్కువ బాధ్యత కలదనియు, విద్యావంతు లగుటచే విద్యార్థులు దండెత్తి వచ్చుచున్న విదేశీయుల పారద్రోల వలెననియు ఆ విన్నపము గోరుచున్నది.

కలకత్తా

కలకత్తాలో రానున్న వారమునందు కొన్ని ముఖ్యమగు సభలు జరుగనున్నవి. భారత రాజకీయ రంగస్థలమునందు కలకత్తా తిరిగి అగ్రస్థానము వహించుటకు తగిన యేర్పాటులు జరుగగలవు. బెంగాలు కాంగ్రెసు శాసన సభా పక్షము కాంగ్రెసు తీర్మానము ప్రకారము శాసన సభలలో పాల్గొనరాదని నిశ్చయించుటకై ౨౦ వ తేదీన సమావేశమయిరి. రాష్ట్ర కాంగ్రెసు కార్య నిర్వాహక వర్గము హర్తాళునుగూర్చి విచారింప తలపెట్టుచున్నారు. సమావేశమున స్వరాజ్య పక్షమువారు శాసనసభలో సైమను కమీషను పైన నొకటి, మంత్రివర్గముపై నొకటి, రెండు విశ్వాసరాహిత్య తీర్మానములు ప్రతిపాదింపనున్నారు. సభ ఫిబ్రవరి ౭ వ తేదీన జరుగును కాని యింకను యీ తీర్మానముగూర్చి నోటీసును పంపలేదు.

ఢిల్లీ నాయకత్వము వహించును

ఢిల్లీ, జన ౧౯:—సర్వపక్ష సమావేశ తీర్మానమును ఢిల్లీ పౌరులు సన్మానించుటకును కమీషను బహిష్కారమునకు తగు యేర్పాటులు జేయుచున్నారు. ఢిల్లీ నగరము ఏజాతి సౌభాగ్యమునుగూడ వెనుకబడి యుండరాదని ఐకమత్యమునుండి పని జేయవలెనను ఆవశ్యకతను కాంగ్రెసువారు, మహమ్మదీయులు, మితవాదులు, స్వతంత్రవాదులు అందరు గుర్తించిరి. బహిష్కారోద్యమమును పడగొట్టుటకు ప్రభుత్వమువారు విశ్వ ప్రయత్నము జేయుచున్న సంగతి తెలుసును. ప్రభుత్వోద్యోగులు స్వలాభముకొరకు దేశగౌరవమును త్యాగము చేయరాదు. బహిష్కారముగూర్చి ఉత్కృష్టముగ ప్రచారము జరుగును. స్వాతంత్ర్య సమరము ప్రారంభమయినది. మనము స్వాతంత్ర్యమునే కోరెదమా శాశ్వత బానిసత్వమునే కోరెదమా తెలుపవలసి యున్నది" అని గౌరీశంకర లాలుగారు ప్రకటించిరి.

అమృతసరు

శిరోమణి అకాలి దళమువారు తమ సంఘము వారందరు రాయలు కమీషను బహిష్కరింపవలెననియు కాశీ తీర్మానము ప్రకారము ఫిబ్రవరి మూడవ తేదీన హర్తాలు జరుపవలెననియు తీర్మానించిరి.

మహారాష్ట్ర కాంగ్రెసు

మహారాష్ట్ర కాంగ్రెసు సంఘమువారు కాశీతీర్మానము నమలుజరుపుటకు, హర్తాళ్ గూర్చి ప్రజలకు బోధపరచుటకును నాయకులందరు వివిధ జిల్లాలలోను గ్రామములలోను సంచారము జేయుటకు యేర్పాటు జేసిరి.

కాశీ

జనవరి ౨౦—హర్తాల్ జయప్రదముగ జరుపుటకు ఏర్పాటులు కొనసాగుచున్నవి. నిన్నను కాంగ్రెసు సంఘ సభ జరిగెను. బహిరంగ సభలు జరిపియు, గోడలకు కాగితము లంటించియు, కరపత్రముల పంచియు పురములో యెక్కువ ప్రచారము జరుపుటకు నిశ్చయించిరి. జిల్లా కాంగ్రెసు సంఘ సభ యిదే జరుగును. ఫిబ్రవరి ౩ వ తేదీన మునిసిపలు బోర్డు కార్యాలయము సంస్థలు అన్నియు మూయించి, వీధి దీపముల శాఖలుతప్ప తక్కిన అన్ని శాఖలలో పనులు ఆనాడు నిలిపివేయవలెనని ౨౦ మునిసిపలు సంఘసభ్యులు తీర్మానించనున్నారు.

విశేషములు

మనుష్యస్త్రీలు చనుబాలను విక్రయించుట

ఆవుపాలు గేదెపాలు మేకపాలు మున్నగువానిని విక్రయించుటకు సంఘము లేర్పడినటులే మానవ స్త్రీల చనుబాలను విక్రయించుటకును సంఘము లేర్పడెను. అమెరికాలో కొందరు స్త్రీలొక సంఘము నేర్పరచిరి. కొందరమంది స్త్రీలు తమ చనుబాలను విక్రయించుట వలన 2600 డాలరులు మొదలు ?600 డాలరులు వరకును ఆర్జింపగలరని మెడికలు రికార్డుల వలన స్పష్టమగుచున్నది. అమెరికను మెడికలు అసోసియేషను జర్నలులో డాక్టరు బి. ఆర్. హాఫ్మెన్ గారు చనుబాలను నిలువచేసి పంచిపెట్టుటను గూర్చిన లెక్కలను ప్రకటించియున్నారు. చాలమంది స్త్రీలు యీ సంఘమున తమ పేరులను నమోదు చేయించియున్నారు. ?? గాలను అనగా అమెరికా దేశమున 231 క్వార్టులు ... లేక ... 3888 పౌను ... గాలనులో నాల్గవవంతు. పైంటు అనగా గాలనులో నెనిమిదవ వంతు. ఈ స్త్రీలలో కొందరు ... ?? గాలను మున్నాళ్ళకు గాలను పాల చొప్పున నెలవంతున యిచ్చుచున్నారు గాని ... తక్కువ. సాధారణముగా ప్రతి స్త్రీ ఒకరోజుకు ఒక పైంటు యిచ్చెదరు. మరికొందరు ఒక క్వార్టు యిచ్చెదరు.

స్తనములను ఎక్కువైన శ్రేష్ఠ పదార్థము అను సాధనమును అనుకొనుటవలన చేతితో పిండుటకు మొదలిడుదురు. ... పాలు వచ్చును. చనుమొన, యిమ్ము మున్నగు అవయవముల (టిష్యూలు) కెట్టి నలుగుడును కలుగదు. ఈరీతిగా పాలు పూర్తిగా పిండుటవలన పాలు హెచ్చుగా గూడ నూరును. ఇటుల పూర్తిగా పిండకపోయినచో బిడ్డకు త్రావినంత వరకే ప్రాగనిచో పాలు నిలువయుండినను అవి క్రమముగా తగ్గిపోవును. బిడ్డలకు పాలిచ్చుటకు గూడ యీ ప్రేరేపణ పైపు చాలా నుపయుక్తమైనది.

ఈ సంఘమువారికి పాలనమ్మదలచు వచ్చెడు స్త్రీలకు వ్యాధులున్నచో ఆవ్యాధులు పాలు త్రాగు శిశువులకు వ్యాపించును గాన సంఘము వారి వైద్యులు ప్రతి స్త్రీని మొదట బాగుగా పరీక్షించిన పిమ్మటనే చేర్చుకొందురు. పాలను యంత్రము (పంపు) సహాయమున పాలిండ్లనుండి పిండిన వెంటనే బుడ్లలో (కంటెయినరు) పోసి సీలు చేసి వానిని మంచుగడ్డ (ఐసు) లో పెట్టి (ప్యాకు) బిగించెదరు. సంఘ మందిరమునకు వచ్చి పిండినచో ఔన్సుకు 14 సెంట్ల చొప్పునను యింట్లలో పిండినచో 10 సెంట్లు చొప్పునను యిచ్చెదరు. సాధారణముగా ఒక స్త్రీకి ఒక నెలకు 240 డాలరులు ముట్టుచుండును. సాధారణముగా ఒక స్త్రీ ఒక నెలకు 18 గాలనుల పాలనిచ్చునని తెలుచున్నది.

నవ్వు

నవ్వు సూర్యకాంతివంటిది. నవ్వు నూతనముగు ఆరోగ్యమును కలిగించును.

నవ్వు ప్రాణశక్తిని ఉత్తేజింపజేయును. విచారమను మబ్బును తరిమివేయుట కది సూర్యకాంతియే.

నవ్వును వినుటవలన అమిత ఆనందము కలుగును. ధైర్య మతిశయించును.

ఒక్క చిరునవ్వువలన పెక్కుమందికి ఉత్సాహమును కలుగజేయును.

నవ్వు సంగీతమువంటిది. అది హృదయములో చాలసేపు నిలచియుండును గాని వెంటనే తొలగిపోదు.

నవ్వుయొక్క మధురధ్వని వినబడినయెడల జీవితవ్యాధులు పటాపంచలగును. దాని నభినందించుటవలన సంతోషభావములు తుములముగా కలుగును.

సంగీతమువలెనే నవ్వు జీవితమునకు మాధుర్యమును కలిగించును.

సుఖప్రసవము

గర్భవతులు ప్రసవవేదనను ఎఱుగకుండ వైద్యులు క్రొత్త పద్ధతిని గనిపెట్టిరట. శరీరమునకు మనసునకు సంబంధము లేకుండ గల నిమిషములుండునట. ప్రసవించు సమయమున పెద్దవైన ఏమియు తెలియకుండ నిద్రించునట, పిల్లపుట్టి నలుపదిపై కొంతకాలమునకు మెలకువ వచ్చి ... ఆశ్చర్యపడెదరట. మొదట మెగ్నీషియం సల్ఫేటు ఇంజెక్షను ఇచ్చిన తరువాత యిరువది నిముసముల ... ఇంకొక ఇంజెక్షనును ఇచ్చి ఆలివ్ ఆయిల్ ఈథర్ ఇన్సులేషనను గావించెదరట. ఇది ప్రక్రియ.

«తివిరి యిసుమున తైలంబు తీయవచ్చు»

ఇసుకనుండి చమురును ఆర్కాన్సాకు ఆమెరికా ప్రకృతి శాస్త్రవేత్తలు సాధకపరచుచున్నారు. సముద్రపు ఇసుక, బురదనుండి చమురును తీయగలమని యీ సంగతికై పరిశోధనలను సల్పుచున్నారు. ఇతడు కలకత్తా సైన్సు కాంగ్రెసుకు ప్రతినిధిగ టూటాజు నుండి వచ్చెను. ఈ పరిశోధనలను అమెరికాలో జేయుచున్నారట.

అధిక ప్రసంగాలు

వింటర్టను ప్రభువుగారు "భారత దేశమును మేము రక్షించితిమి"ని జయభేరి మ్రోగించుచున్నారు. అవును నిజమే. కసాయివాడు మేకల సంరక్షించునటుల బ్రిటిషువారు భారత దేశమును రక్షించుచున్నారు.

* * * * *

ఇంగ్లీషు వార్తాపత్రికలు, ఇంగ్లండులోని వింత గంతులు వేయుచున్నవి. కాంగ్రెసు వార్తల నేమాత్రమో, చిన్న యక్షరములతో త్రోసివేసిరి. కాంగ్రెసు కార్యక్రమము, తీర్మానములు క్షుద్రములనియు, దాని తీర్మానములు భారతీయుల యభిమతమును దెలుప జాలనియు ప్రచారము సాగుటకై యీ యెత్తు. సైమను కమిషనుకు తోడ్పడి లెనుకాడి చిన్న జాతుల తీర్మానమును, వారి ప్రక్రమమును తాటిసాక్షరములతో మొదటి పేజీలలో ప్రకటించిరి! ఈ పద్ధతే భారత జాతి ఉత్సాహమును గురియైనట్లును, వాని తీర్మానములే భారతదేశ సమ్మతి బడసినట్లును చాటుట వారి యుద్దేశము. పాపము! అమాయకులు పిల్లి కండ్లు మూసికొని పాలు త్రాగును, లోకమంతా చీకటని తలచునట! వీరి చర్యయు నటులనే యున్నది.

* * * * *

అల్వారు మహారాజుగారు ముస్సోలినీ గారినుండి గురూపదేశము పొందినారు. దీనికి వారి నూతన శాసనమే తార్కాణము. వీరు బ్రిటిషు ప్రభుత్వము వారి ప్రియసోదరులు. సోదరహితముచే కాబోలు సంస్థానపు రాబడి లోసగము స్వసౌఖ్యమునకు వినియోగించుచున్నారు. దీనికి తోడుగ ముస్సోలిని మంత్రమహిమ యింకె యెట్టి ఘనకార్యములను ప్రేరేపించునో!

* * * * *

ఇబ్నిసౌదుగారు స్త్రీ పురుషులు బహిరంగముగ కలసిమెలసి సంచరింపగూడదని శాసించిరి. ఇండియాలో ప్రభుత్వము వారు సాంఘిక విషయముల గూర్చి తమ శ్రద్ధ వహింపలేదని మనము మొఱలిడుచుందుము. ఇట్టి మొఱలు లేకుండా ఇబిన్సౌదుగారు ఉత్సాహముతో శాసనములపై శాసనముల్ చేయుచున్నారు. ఇది హెజాజు ప్రజల సౌభాగ్యమా? దౌర్భాగ్యమా?

ఇస్లాం దేశములు—టర్కీ, ఈజిప్టు, పర్షియా, ఆఫ్ఘనిస్థానము, ముందుకు పరిగెత్తుచున్నవి. హెజాజు సుల్తాను వెనుకకు పరిగెత్తుచున్నారు. అదిగమనమే, ఇదీ గమనమే! ఏదో ఒక గమనము చాలు!

* * * * *

సైమను కమిషను విషయమునందు భారత దేశముయొక్క దృఢసంకల్పము

నిరసింపుము! బహిష్కరింపుడు

కాని సర్ ఫ్రెడరిక్ వైటుగారీ చర్యను మందలించుచు, పిలుపు గలుపుచున్నారు.

అసమ్మతి దెలుపుము! కాని

సహకారము చేయుడు!

వినరె పిచ్చివారి కొనరమును కదా!

* * * * *

యూరోపులో «శాంతి, శాంతి» యని చెప్పులు చిల్లులు పడునటుల, గొంతుకలు బొంగురు పడునటుల, క్రియాశక పగలక, మంత్రులు, రాజ్యాంగ వేత్తలు ఉపన్యాసములపై ఉపన్యాసములిచ్చుచున్నారు. కాని దీనికి తోడుగ ఇటలీ, గ్రీసు, యుగోస్లావియా ఒక సంధి చేసికొనినవి. దీనిజూచి అదరిపడి రష్యా, పర్షియా మున్నగు ప్రాచ్య దేశములతో సంధిచేయ టర్కీ యాతురపడుచున్నది. ఇదియిది పోలెండు ముఖము చిట్లించుచున్నది. యుద్ధపరికరముల విషయమున ఇంగ్లండు మొండితనము జూచి, అమెరికా నౌకానిర్మాణము ప్రారంభించినది. ఇది జూచి «యూరోపు జాగ్రత్తపడవలెను»ని ఫ్రాంసు చిందులు త్రొక్కుచున్నది. ఇవన్నియు శాంతి సన్నాహము కాబోలు. నోరు రామ రామ, మనస్సు కుంపటిలోని మడుములపై అన్నట్టున్నది.

వివిధ విషయములు

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

ఇంద్రజాలము మహేంద్రజాలము

[illegible]

[illegible]

[illegible]

గోలకొండ పత్రిక

ప్రభవ సంవత్సర మాఘ శు॥ 3

బుధవారము

భారత ఇండస్ట్రియల్ కంపెనీ, హైదరాబాదు

మన నగరమున స్థాపింప బడియున్న ఈ కంపెనీయొక్క ప్రాస్పెక్టసు (వివరపత్రిక) ఇంతకుముందే ప్రకటింప బడినది. ఈ కంపెని యుద్దేశములు "నిజాం రాజ్యముయొక్క నానాభాగములలో కొన్ని కేంద్రములను ఏర్పరచి, అచ్చట చేతితో నూలు వడకు పరిశ్రమను నేతనేతను [redacted]ద్ధరించుటకును, ముఖ్యము వ్యవసాయదారులకు తీరిక సమయము భోగపరిత్యజించుటకును, మరియు సామాన్యముగా వేరేపని చేయక యుండు బీదలు మొదలగువారికి పనికల్పించుటకును, ప్రయత్నించుట"యై యున్నది.

ఈ కంపెనీ జాయింటిస్టాకు (సమిష్టివర్తక సంఘ) పద్ధతిని నడుపసంకల్పించి యున్నారు. విఖ్యాత దేశభక్తులగు శ్రీ వామననాయకు గారును ఇతర మహాశయులును దీనికి డైరెక్టరులు. దీనికొరకు ముఖ్యముగా పరిశ్రమ చేయుచున్నవారు శ్రీయుత నాగేర్ అంజయ్య బి. ఏ. గారు. వీరు కొన్ని వత్సరముల నుండి సికింద్రాబాదు నగరమున ఖద్దరును ఉత్తమమగు నూలుతో సహా తయారుచేయు సాధనములనే యీ దుకాణమున అమ్మించుచున్నారు. ఇప్పుడును వీరి దుకాణము జరుగుచునే యున్నది. అయినను, కొలదిమాత్రపు పనితో తృప్తిబొందక, దేశమున ఖద్దరు వ్యాప్తియొక్క అవసరమును, ఉపయోగమును గ్రహించి వీరు యీ యుదారభావ ప్రేరణచే కార్యరంగమునకు దిగియుండుట యెంతయు సంతోషావహము. ఉస్మానియా విశ్వవిద్యాలయ పట్టభద్రులైన వీరు దేశముయొక్క ఐశ్వర్యమును వృద్ధిచేయ నట్టిదియు, బీదల పాలిటి కల్పవృక్షమునదగి నట్టిదియునగు ఖద్దరుకు ఉద్ధరణము చేయించుటకు పాటుబడుట చాల ప్రశంసనీయము

వీరి యుద్యమము సర్వవిధముల ప్రోత్సాహించదగియున్నదని మాతలంపు. నిజాం రాష్ట్రములో బ్రిటిషు హిందూదేశమునందు వలె రాజకీయమగు సంచలనమునకును ఉద్రేకమునకును తావుగాని అలవాటుగాని లేనందున ఖద్దరు పరిశ్రమయు, ఖద్దరు ధారణమును రాజకీయ కల్లోల కారకముగ నెవ్వరు తలంపరు. అందుచే, మహాఘనత వహించిన నిజాము ప్రభుత్వమువారు ఖద్దరును ఒకనాటికిని నిరసించి యెరుగరు. ఇట్టి దేశమున దేశోపకారియగు ఖద్దరు వ్యాప్తికి ఎంతయో యవకాశము కలదు. దేశసోదరు లీసదుద్యమునకు కేలూత యొసగుట అవసరమని మేము విశ్వసించుచున్నాము. ఆంధ్ర మహారాష్ట్ర కర్ణాటక సోదరుల నీ విషయమున ప్రబోధించుచున్నాము!

బహిష్కారోద్యమము

ఈ యుద్యమము నానాటికి తీవ్రమగుచు, పలుగెడల నలుము కొనుచుండుట సంతోషకరము. బొంబాయిలో మున్న షౌకతలీగారి యధ్యక్షత క్రింద ౫౦ వేల మునల్మానుసోదరులు గూడి బహిష్కారముగూర్చి తమ దృఢ సంకల్పమును వెలిబుచ్చిరి. మద్రాసులో కూడ సుమారు ౫౦ వేల పౌరులు సమావేశమయి యీ తీర్మానమునే ధృవపరచిరి. ఇంతవరకు మౌనము వహించియున్న జస్టిసు పక్షమువారిప్పుడు బహిరంగముగ సైమను కమిషనును నిరసింపవలెనని తీర్మానించిరి. కేవలము వ్యాసములు, తీర్మానములతో సంతసించక కార్యసరణిని వివిధ సంఘములు కార్యాచరణలో బెట్టుట ప్రశంసనీయము. ౩వ ఫిబ్రవరి నాడు దేశమంతట సభలు జరుగును. గోడలపై ప్రకటనలనంటించుటకును, కరపత్రములను పంచుటకును, విస్తారముగ నల్ల జెండాలతో నూరేగింపులు జరుపుటకు బొంబాయి కాంగ్రెసు కమిటీవారు ౫౦౦ రూ॥ ప్రత్యేకించిరి. బొంబాయి మున్సిపల్ కార్మికులు ఫిబ్రవరి మూడవ తారీకున సమ్మెగట్టి హరతాళోత్సవమున పాల్గొందురు. ఢిల్లీ నగరమునకూడ ప్రతి ప్రాంతమున సభలు జరుపుటకు గాటిశంకర లాల్‌గారు పూనుకొని యున్నారు. మహారాష్ట్రనాయకులు రాష్ట్రమున కాశీతీర్మానమునకు సభలు జరుపుటకు ప్రచారమునకు బద్ధులుచేరి యున్నారు. అమృతసరములో అకాలీదళము హర్తాలును చక్కబెట్టనుకొనిరి. కలకత్తాలో నీసందర్భమునకు సన్నాహములు జరుగుచున్నవి. కరపత్రములు, సభలు, ప్రకటనలు, మునిసిపలు సమ్మెలు మొదలగునవి గూర్చి కార్యాలో ప్రయత్నములు జరుగుచున్నవి.

ఇంతేకాక యీ యుద్యమము శాసనసభలలో గూడ ప్రవేశించినది. మధ్యరాష్ట్ర మీవిషయమున దారిజూపినది. శాసనసభలో బహిష్కారతీర్మానము సాధింపబడినది. బీహారు, కలకత్తా, చెన్నరాష్ట్ర సభలలో కూడ నిట్టి తీర్మానములు ప్రతిపాదింపబడు చున్నవి. మధ్యరాష్ట్రమంత్రివర్గమీ తీర్మానమునకు సుముఖులై యున్నారు. ఇట్లుకొక్కపంచనలేక వివిధప్రాంతములందు ప్రయత్నములు జరుగుచే యున్నవి. కాని ఆందోళనముంకను తీవ్రముగ జరుగవలసియున్నది. ఇంగ్లండులో వివిధరాజకీయ పక్షములవారును, దీవెనలిచ్చి, యీ కమిషనును సాగనంపుచున్నారు. మన యసమ్మతిని నిర్లక్ష్యము జేసి, మనపై నీ సంఘమును నెట్టుచున్నారు. వారి పట్టుదలకు మించిన దీక్షతో భారతీయులు కమిషనను నిరసించి, బహిష్కరించి వారిపాటును వ్యర్థపరచి, వచ్చిన దారిని బంపివేయవలెను. భారతదేశవిముక్తి ఆత్మగౌరవములు దీనినికోరుచున్నవి. ఇదిగ్రహించి భారతీయులీ యుద్యమమునకై తమ యాశక్తులనివినియోగింతురుగాక.

విఖ్యాత వీరుల మల్ల యుద్ధము

పోలండులో పేరుపొందిన జిస్కో యను వస్తాదు ౨౦ తేదిన బొంబాయి రేవులో దిగెను. హిందూదేశ మంతటికిని అసమానుడని పేరువచ్చిన గామా అను వస్తాదుతో ఇతడు కుస్తీ చేయదలచి వచ్చినాడు. పాటియాలాలో కుస్తీ జరుగును.

జిస్కో వస్తాదు కేవల బాహుబలము నాగరికుడైనను ప్రాగుడు. ఇతని యెత్తు ౫ అడుగుల ౧౦ అంగుళములు, కుస్తీ చేయుటయే వృత్తిగా ౨౦ సంవత్సరములనుండియు ఇతడు కసరతు చేయుచున్నాడు. ఇతడు యూరోపు, ఆస్ట్రేలియా, న్యూజీలాండు, దక్షిణ అమెరికా దేశములలో అనేకమందిని ఓడించి వచ్చియున్నాడు. మన భారతదేశపు వస్తాదగు గామాగారిని తప్పక చిత్తుచేయగలనని ధైర్యముతో నున్నాడు.

స్థానికవృత్తాంతములు

మహారాజా బహద్దరుగారు

మహారాజా సర్. కృష్ణప్రసాద్ బహద్దరు గారు గుల్బర్గా ఉస్మానాబాదు మున్నగు స్థలములందు పర్యటనము సలిపి తుదకు మొన్నటి దినము హైద్రాబాదునకు తిరిగి విచ్చేసిరి.

నవాబు అమీర్ జంగు బహద్దర్

వీరు కౌరా వద్ద మున్నగు స్థలములందు పర్యటనము సలిపినట్లు తెలిసినది.

మీర్జా యార్ జంగ్ గారు

ప్రధాన న్యాయమూర్తులగు నవాబు మీర్జాయార్ జంగ్ బహద్దరు గారు బాగర్ కర్నూల్, నారాయణపేట అమ్రాబాదు మున్నగు స్థలములందు పర్యటన సలుప వెడలియున్నారు.

స్వాగతపత్రము

మహారాజా కృష్ణప్రసాదు గారు షోలాపూరు నెడ వెళ్ళినపుడు అచటి పుర పారిశుద్ధ్య సంఘమువారు మహారాజా వారికి స్వాగత పత్ర మర్పించిరని ముషీర్ తెలుపుచున్నది.

వింతవార్త

కొండరు దినముల క్రిందట అల్వాలునుండి మహారాజా సర్ కృష్ణప్రసాద్ గారి గృహమునకు కొత్తగా యున్న యొక రత్నపు రాళ్ళను మహారాజుగారు గ్రహించిరి. విచారణపై కొందరు సేవకుల వలన పోయినదని నిర్ధారణ చేయబడెను.

ఉపాధ్యాయుల ట్రైనింగు కాలేజీ

ఉపాధ్యాయుల ట్రైనింగ్ కాలేజీ సెలవుల తరువాత మొదటి తేదీన తెరువబడునని విశ్వాసార్హ ప్రకటనలవలన తెలియుచున్నది.

పురానాపులు (పాతవారధి) వద్ద

వరదలతో చనిపోయినవారి అంత్యసంస్కారము

ఈ విషయమున శవములను దహనము చేయుటయందు ఈ దినములలో చాల కష్టముగ నుండెను. కట్టెలు సరిగా దొరక కుండెను దొరకినను తగినంత దొరకక దహనము బాగుగా జరుగకుండెను. ఈ సంగతి విని గమనించి మతాభిమానులగు శ్రీయుత కృష్ణస్వామి ముదిరాజు గారును వారి మిత్రులును మంచి ఏర్పాటులు చేసియున్నారు. ఇప్పుడు అచ్చట కట్టెల సిద్ధముగా నుంచబడినవి. వారికి వెల యియ్యగలిగినచో యియ్యవచ్చును. పేదవారు యియ్యకపోయినను ధర్మార్థముగా కట్టెలు యిప్పించబడును. అక్కడ సంస్కారము చేయించుటకు బ్రాహ్మణులను కూడ ఉంచబడియున్నారు. ఎవరైనను ఈ కార్యమున సహాయము చేయదలచినచో అక్కడి గుమాస్తా వద్ద ఉన్న చందా రిజిస్టరులో వ్రాసి యియ్యవచ్చును. ద్రవ్యము కొరకు కట్టెలకొరకు దానముగా యియ్య దలచినవారు ఆ ప్రకారము చేయవచ్చును. ఈ కార్యమునకై శ్రీ కృష్ణస్వామిగారు రు ౧౦౦ లు విరాళము దయచేసియున్నారు. ఇట్టి ఇంతను ఆరంభించినారు. వీరు పాదలందరకు ధర్మకర్తలై ఏర్పాటులను లాభము పొందవలయునని ఆర్థికముగా సహాయము చేయుదురని యాశించుచున్నాము.

లార్డు హార్డింగుగారి ఆగమనము

ఈ మాసము చివర లార్డు హార్డింగ్ గారు హైద్రాబాదు నకు వచ్చుదురని ప్రతీక్షిస్తున్నది. వీరు ప్రభుత్వము గారి ఆతిథ్యము పొందనున్నారట.

గ్రంథాలయస్థాపకులకు సూడ, యొక నేరమేనా?

నిర్మల పాఠశాల యందొక ఉపాధ్యాయుడగు మ॥ రా॥ పాండురంగ పాణి రాయుడు గారు మాన్య. గ్రంథాలయము స్థాపించినందులకు శిక్షగా జోగ్ అను గ్రామమునకు బదిలీ చేయబడిరని ,,గోలకొండ'' వ్రాయుచున్నది. పాపమాయన, పాఠశాలాధికారులు గారు ,,ప్రజా సంఘముల గ్రంథాలయములను, సర్కారువారి నౌకరులలో కలుపమని, యొక్క ధర్మ యుత్తరములను పంపినవారు లెక్క చేయ లేదట!

ఇది చాల శోచనీయమగు విషయము. దీని విషయమై మా యభిప్రాయమును వెల్లడించుటకు బదులు విద్యాశాఖ యధికారుల దృష్టి కాకర్షించ దలచుచున్నాము. మాకుమాత్రము గ్రంథాలయ స్థాపన మొక నేరము కాదని గట్టి నమ్మకమున్నది. సర్కారువారు ప్రోత్సహించుటకు బదులుగ, చిక్కులు పెట్టుట విచారకరము!

(రయ్యతు పత్రిక)

చిటితలపు

౧

ప్రపంచమున పవిత్రమగు నాదు తల్లి!

ఆతల్లి

చిన్న నాడు పుట్టి రోజుల ఆకలి తీర్చి, ఆ తురికొని నన్ను ముద్దాడి పాలిచ్చిన దేవత!

నాతల్లి

నిద్రలేచ్చి, కన్నీరు తుడిచికొని, ఏడ్చుచునుండ, పంపరమున నొక మెత్తని పక్కమీద చేర్చి, నిద్దురపుచ్చె చుపుము. వ్రాసుమధుర గాత్రముతో, జోలపాడి నిద్రపుచ్చినదెవరు!

నాతల్లి

బాల్య క్రీడలలో నెచ్చెలికి, చాపచ నేలంగ తి ఏడ్చుచుండ, పరుగువచ్చి, మించిన ప్రేమతో కౌగిటచేర్చి, ప్రేమతోడను ముద్దులతో బాధ మాన్పినదెవరు?

నాతల్లి.

వెన్నెలరేయి చల్లని గాలిలో చాపవేసి, ,,అనగనగా ఒక రాజు'' కథల జెప్పినా వెత వ్యాధయు మానంద విస్మయములచే గంతులిడ జేసిన దెవరు?

నాతల్లి

II.

అమ్మా!— ఈ ఒక్క మాటలో ఎన్నిలోకముల మాధురీ మహిమ, విమాన మహిమ పొంగి పొర్లుచున్నది. అట్టి దయామయి పూజార్హ నాయమ్మ నా నమస్కృతుల నందుకొనగలవా?

తల్లీ! అట్టి కాలము నేను కోరంప జాలను. బాల్యము నాటి ప్రేమ విషయాలన్నియు మరిగియున్నవి.

తల్లీ! నా కౌమారమున నా కొక్కరు తుడిచిన యుత్తమములను బుద్ధులు నా నిరంతర స్నేహమే దిద్దుకొనుచున్నది.

తల్లీ! వృద్ధవై, బలము తగ్గి, అసహాయవై యుండినపుడు నేను నీతో రోగమై సేవించుచుందువాడ!

తల్లీ! జీవిత యాత్రముగించి, శాశ్వత శాంతిధామమునకు నీవేగినావు. నా నిగూఢ హృదయమున నాదరణ్ముతో అర్పించు ఈ పుష్పాంజలి నా జీవితధ్యేయ'

వి. రామచంద్రరావు.

హైదరాబాదు

బజారు ధరలు.

వేలూరి లింగయ్యా అండ్ సన్సు.

వర్తకులు, కమిషన్ ఏజెంట్లు

ఉస్మానుగంజు హైద్రాబాదు. (దక్కను)

ధరలన్నియు హాలీలు.

పల్లా — ౧.౨౧ సేర్ల తూకం

సేరు—౮౦ తులములు.

(మాసు సు॥ ౬)

కందిపప్పు	[illegible]
పెసరపప్పు	[illegible]
మినుపపప్పు	[illegible]
పెసర పప్పు	[illegible] వరకు
శనగ పప్పు	[illegible] వరకు
శనగ పప్పు	[illegible]
బన్సీరవ్వ గోధుమలు	[illegible]
ఎర్ర గోధుమలు	[illegible]
కరబతి గోధుమలు	[illegible]
బక్సీ గోధుమలు	[illegible]
మక్కా గోధుమలు	[illegible]
నాజుకు రాందబియ్యము కొ॥	[illegible]
నానకరాం ,, పాత॥	[illegible]
ఉల్లిగడ్డ	[illegible]
ఎల్లిగడ్డ తెల్ల	[illegible]
మంచినూనె తెల్ల	[illegible]
గోలా	[illegible] వరకు
పకోడిబియ్యము	[illegible] వరకు
అనుకోలుబియ్యము పాతవి	[illegible]
అంకెలు మంచవ	[illegible]
శనగలు	[illegible]
పుట్నాలు	[illegible]
ధనియాలు తెల్ల	[illegible]
వెండి తు ౧౦౦	[illegible]
బంగారం తులం కి	[illegible]
సావరిను	[illegible]
నోటు	[illegible]
రూపాయి	[illegible]
పాక్కటుర్ బియ్యము	[illegible]
అనుసన్న బియ్యము	[illegible]
నూకవబియ్యము	[illegible]
తెల్ల జొన్నలు	[illegible]
పచ్చజొన్నలు	[illegible] వరకు
సజ్జలు	[illegible]
మినుములు	[illegible]
పెసర్లు తెల్ల	[illegible]
పచ్చమిరప కొత్తవి	[illegible] వరకు
చింతపండు	[illegible] వరకు
కాకి గోధుమలు చి॥ ౧౨౦	[illegible]

గ్రామ సమాచారములు

పెంబర్తి

(ప్రత్యేక విలేఖరి)

ప్రభుత్వ [illegible]లగు మహారాజా కృష్ణప్రసాదు బహద్దరు జాగీరులలో నొకటియగు కసుబా గ్రామము. ఇచట బెజవాడ రైల్వే స్టేషనుగలదు. గృహసంఖ్య (౫౦౦) కి పైగానున్నది.

అధికార వర్గము

ఇచట పోలీసు ఠాణా, తహసీలాఫీసు, వైద్యశాలయును గలవు. మూడునాలుగు గ్రామములపై యధికారము సాగించు తహశీల్ కచేరి యుండుటచే యీ గ్రామము తాలూకా యని పిలువబడు చున్నది. ఇది దేవతా స్థానమగు ఆలుగాల జిల్లా క్రిందిది.

పాఠశాల

ఏయొక చోటనో, ఏవిద్యార్థి మానినను అధికారిచేతనో గాని జాగీరులలో పాఠశాలలు నెలకొల్పబడుట కలలోనిమాట. నేత సౌభాగ్యాభివృద్ధికై కంకణము గట్టిన మహారాజా బహద్దూరు గారట్లుగాక తమ పరిపాలనమున జేరిన అన్ని జాగీరుల పల్లెలయందువలె ఇచటను ఇరువురుపాధ్యాయులు నిలుచునట్టి సౌకర్యము గల్పించియే యున్నారు. మ. రా. గొంగిరెడ్డి చిన్నకృష్ణారెడ్డి దేశ్ గారి విశాల భవనమున పాఠశాల నెలకొల్పబడినది. ఇందు ఒక మహమ్మదీయ సోదరుడు ప్రధానోపాధ్యాయుడుగాను, ఒక హిందూ సోదరుడు సహాయోపాధ్యాయుడుగా నున్నారు. బాలురకు ఉరుదూ, తెలుగు భాషలు నేర్పబడు చున్నవి. సహాయోపాధ్యాయులు ఉభయ భాషా ప్రజ్ఞగలవారైనను వేతనము కొలది. ఐనను, దేశముఖుగారు విద్యాపేక్ష గలవారగుటచే వీరికి సాయపడు చున్నారు. బాలుర సంఖ్య ౫౦ కి పైగా నున్నను చదువవచ్చువారు కొందరే. ఈ విషయమున పౌరులు శ్రద్ధ వహించుట లేదని, తోచుచున్నది. పాపము వీరింకను మేలుకొనలేరు కాబోలు. వీరిపట్ల ఉపాధ్యాయుల శ్రద్ధ అత్యవసరమై యున్నది.

లోహ పరిశ్రమ

గ్రామ మొత్తములో నాల్గింట ఒకభాగము అనగా ౧౦౦ కి పైగా కంచరి (కంసాలి) యిండ్లు గలవు. నిజాం రాష్ట్రమున ప్రసిద్ధి గాంచిన లోహ పరిశ్రమ స్థానములలో ప్రస్తుతమీ గ్రామము అగ్రస్థానము నెక్కి యున్నది. అతి చతురులగు పనివారు గలరు. వెండి రాగి, కంచు, ఇత్తడి లోహములచే వివిధోపకరణములు సిద్ధము చేయుచుందురు. అత్తరు దానులే కావు, సాంబ్రాణి దానులే కావు, కలందానులే కావు, కరదీపములే కావు, పన్నీరు పాత్రలే కావు, అనేక చిత్రవస్తువుల విచిత్రముగను, రామణీయకముగను, దృఢముగను సిద్ధము చేయబడి విశ్వకర్మ నైపుణ్యమును వెలిబుచ్చు చుండును. దేవతా స్థానోపయోగములగు పలు విగ్రహవాహనములు మొదలైనవియు, గృహోపయోగములగు గంటె మొదలు గంగాళము వరకు గలవియు, పలు రకములు సిద్ధము చేయబడి, రైల్వే సౌకర్యముండుటచే వివిధ ప్రాంతములకు ఎగుమతి చేయబడు చుండును. మ. రా. పింగిలి వేంకట రామారెడ్డి దేశ్ వడ్డెపల్లి గారియింట కాబోవు వివాహము నిమిత్తము వివిధ వస్తువులు జేయుటకు నాలుగు మణుగులు (౪౦౦ శేర్లు) వెండి యిచ్చటికి పంపబడినది. ఈ రీతినే అల్పక్రయమునకు లభించు రాతివెంబడి సామానులు తయారు జేసినవో ఇచ్చటి పరిశ్రామికులు విదేశవస్తు బహిష్కారోద్యమమునకు తోడ్పడినవారే!

లోపము

తాలూకాయని పేరుబొంది, అధికారి వర్గమునకు సుర్గమై, విద్యావంతులగు బ్రాహ్మణ క్షత్రియ (రెడ్లు) వైశ్య సముదాయమునకు నిలయమై ప్రసిద్ధ పారిశ్రామిక స్థలమయ్యు నీ గ్రామము ఒకగొప్ప లోపముగలిగి యున్నది. గ్రామవాసులను "గ్రంథాలయమున్నదా" యన్న "అంథాలయమా" యనిఅందురు. "వార్తాపత్రికలు వచ్చునా యన్న" అవియెట్లుండు ననిఅందురు. ఇది కడు విచారము. అంధకారావృతమై దుర్భరావస్థలోనున్న దేశము నుద్ధరించుటకై ప్రభుత్వమువారెన్ని వ్యయములకైన వెనుదీయక, విజ్ఞానాంకురముల నాటి వానిని పెంచుకొని సౌకర్యముల దేశీయుల కొసగిరి. వీరిపట్ల ఆయంకురముల బోషించి వృద్ధిపరచ కొనలేక పోవుట శోచనీయ మనవలదా?

ఈ గ్రామమున అధికార మందేమి, పలుకుబడి యందేమి అతిథి సత్కారమందేమి రా॥ గొంగిరెడ్డి నారాయణ రెడ్డిగారు మరువ దగినవారు. వీరు ఉర్దూ తెనుగులందు ప్రజ్ఞ గలవారు శ్రద్ధ వహించినచో కొంచెపు సాయమున వీరీ లోపమును తప్పక తీర్చెదరు. ఇట్టి ప్రయత్నాభిలాష భగవంతుడు వీరియందు నెలకొల్పుగాక! గ్రామాభివృద్ధికి కారణములగు పఠన మందిరములు, పాఠశాలల విషయమున శ్రద్ధబూనగల గ్రామముని శీఘ్రముగ వాని నెలకొల్పి, పోషించినగాని, యీ గ్రామమునకు సాటి గ్రామములో తలవంపులగును.

మంథెన

(స్వకీయ విలేఖరి)

బ్రహ్మచారి

కొన్ని దినములనుండి యిచ్చటికొక బ్రహ్మచారి వచ్చినాడు. అతడు విజయ నగరమునందొక హైస్కూలును స్థాపించినాడట! ఆస్కూలులో సుమారు నాలుగైదు వందల విద్యార్థులు చదువు చున్నారట. ఇతడాస్కూలు కొఱకు విరాళముల ప్రోగుజేయ వచ్చెనని విరాళములను జమచేయు చున్నాడు. ఇచ్చట తహసీలుదారు గారియింట బసజేసినాడు.

దౌరా

ఇచ్చటికి నాలుగురోజుల క్రింద నాజిం సాహెబు సదరు అదాలతు వరంగల్ గారు దౌరా దయజేసి యుండిరి. వారు నిన్న యిచ్చటినుండి ప్రయాణమైరి.

కాలము

పగలెండలు విశేషముగను, రాత్రులయందు చలి తక్కువగను నున్నది.

గ్రంథాలయము

చందాదార్లు చందాలనియ్యక బకాయి లుంచు చున్నారనియు, వారు సత్వరము బకాయిలను చెల్లించుటకై కార్యనిర్వాహకులు కోరుచున్నారనియు తెలియుచున్నది.

ఎఱ్ఱుపాలెము

(విలేఖరి)

సుమారు వారము దినముల క్రింద మా మధిర తహస్సీలుదారుగారు ఇచ్చటికి వేంచేసినారు. ఇరువలన వీరికి, పటేలు పట్వారీలకు, చేగారీలకు పని బాగుగా కలిగినది. భూముల మొంతఖితలు చేసినవారు చెయించు కొనినవారు ఈ సందర్భమున చకచకగా పైరవి చేసి తహస్సీలు దారుగారి మెప్పును పొందినారు. తహస్సీలుదారుగారితో అర్థాధికారియగు పేష్కారుగారికి కూడాపని బాహుళ్యము కలిగినది!

మామగులు వెట్టిపనులు బాగుగానే చేయించు న్నారు. పాఠశాలలో బాలురు దేశాలయమునకు ప్రాతస్సంధ్యాకాలములలో పోయి, తమ జీవితములో తమకు తహస్సీలుదారీపని దొరకేటట్లు చేయవలసినదిగా శ్రీ చంద్రమౌళీశ్వర స్వామివారిని ప్రార్థించినారు. ఎంతగొప్పపదవి! బాలుర కోమలహృదయములలో తహస్సీలుదారుగారి గొప్పదనము, ఆ అధికార ధూర్వహత్వము, ఆపలుకుబడి, ఎంతలెంతటి కోరికలనైనా పుట్టించింది! కల్లెటూరి పిల్లలుకదా? ఇంతకంటె గొప్ప ఆదర్శము వారికేదియుండగలదు? ఈ అధికారిగారు మహాఘనత వహించిన ప్రభువుగారి బంధువులలో నివారని యొకవదంతి! ఎంతవరకు నిజమో దేవునకెరుక!

వీరి గొప్పదనమే యిట్లుండగా, క్రొత్తగావచ్చిన తెల్లదొరల అధికారమెంత గొప్పదో! వారెంతెంతటి ఘనకార్యము లొనర్చెదరో! వెనుక బడియున్న ఈ రాష్ట్ర ప్రజలకు ఎట్టి మేళ్లు ఒనగూర్చెదరో! వారెప్పుడీ ప్రాంతములకు వచ్చెదరో? ఎప్పుడు ప్రజల కష్టనిష్ఠురముల తెలిసికొందురో కదా, యని జనుల ఉవ్విళ్లూరుచున్నారు. వారికి ఎట్టి సత్కారాహులు చేయవలసి యుండునో సుమా! అని ప్రజల ఆందోళనము!

శ్రీ తహస్సీలుదారుగారి ఆగమన సందర్భమున కొండపల్లి భోగమువాండ్లు నృత్యగీతాదులచే శ్రీవారిని ఇచ్చటి ఇతర ప్రేక్షకులను ఆనంద సాగరమున నోలలాడించిరి! దినములు మనోహరముగ గడచెను! గ్రామ పాఠశాలలవారు, చుట్టుపట్టుల గ్రామముల బడిపిల్లవాండ్రును తహస్సీలు దారు తమ పాఠశాలలకును వచ్చి మంచి బహుమానములు యిచ్చెదరని ఆశపడి యుండిరట! కాని తహస్సీలుదారుగారికి తీరిక కలుగలేదు!!

ప్రతి వ్యాపారమును

పూర్తిచేయును.

[illegible]

[illegible]

[illegible]


హాంబరు సైకిలు ఏంటు

కూటాను సెకెన్ని

లిమిటెడ్

[illegible]

హైదరాబాదు (దక్కను.)



The Car for Today—and Tomorrow

Dodge Brothers Four supports the contention of leading automotive engineers that the car of the future will be comparatively light and of medium wheelbase.

For it will travel rough roads with greater comfort than other cars of its weight, and forge its way through traffic as no larger car can do with safety.

Dodge Brothers motor has always been noted for economy of fuel and oil but in this new Four with the famous "124" motor, oil economy is made more certain by an improved lubrication system and gasoline consumption is reduced one fifth.

DODGE BROTHERS
MOTOR CARS

గోలకొండ పత్రిక

103552

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 హైదరాబాదు—దక్కన్. REGISTERED No. M. 2185

[illegible] { ప్రభవ సంవత్సర మాఘ శు॥ ౬ శనివారము ౨౮ జనవరి ౧౯౨౮ } సంచిక [illegible]

జపానులో వస్త్రశిల్పత

([illegible])

[illegible]